## జాతకం

# తూర్పు ముఖమున్న ఇల్లు సరికాదు

నా ఆర్థిక పరిస్థితి ఏం బాగోలేదు. గత నాలుగు నెలలుగా శాలరీ, నా ఉద్యోగ స్థితి ఎలావుం టుంది? భవిష్యత్తులో వేరే ఉద్యోగం దొరుకు తుందా?

– కె. లక్ష్మీ కుమార్, నెల్లూరు

మీరు ఇపుడున్న జాబ్‌లోనే కొంతకాలం ఉం డండి. 2014 నవంబర్ తర్వాత మార్పుం టుంది. ఈ సంవత్సరం సెప్టెంబర్ నుంచి బాగా నే ఉంటుంది.

కొన్ని పరిహారాలు పాటించడం మేలు.

'సుమంతో సుమంతో కార్తవీర్యార్జునాయనమః' అనే మంత్రాన్ని రోజూ గంటసేపు జపించడం మేలు. ఏ రకమైన రత్నం ధరించవద్దు కొన్ని రోజులు. ప్రతి బుధవారం దేవాలయ సంద ర్శన మంచిది. వచ్చే సంవత్సరం నవంబర్ నుంచి రవి ప్రవేశం వలన స్థలమార్పు కూడా ఉంటుంది.

★★★

నాకు ఉద్యోగం ఎప్పుడు దొరుకుతుంది? ప్రయి వేటు ఉద్యోగం దొరుకుతుందా లేక ప్రభుత్వ ఉద్యోగం వస్తుందా?

– పింగళి శ్రీనివాస్, విజయవాడ

గవర్నమెంట్ జాబ్ అవకాశాలు కొంచెం సుమా రుగా ఉన్నాయి. ఏ జాబ్ చేసినా మంచిదే చేసే అవకాశాలున్నాయి ముందు ముందు. అందుకు కొన్ని పరిహారాలు పాటించడం మేలు. ఉగాది సమయానికి వృత్తి, వివాహం వరుసగా సూచింపబడుతున్నాయి.

పరిహారాలు...

ఉండే ఇల్లు ఎట్టి పరిస్థితుల్లో వాయువ్య ముఖం (పశ్చిమ /ఉత్తరం) కాకూడదు. అలాగే వాయు వ్యంలో ఎలాంటి దోషాలు ఉండరాదు. బహుశా మీరుండే ఇంటికి ఈ రకమైన దోషాలు ఉంటే చూసుకోండి. వేలుకి 'ముత్యం' పనికిరాదు. కుడిచేతి ఉంగరం వేలుకి కెంపు, చూపుడు వేలుకి కనకపుష్యరాగం కలిపి ధరించండి. తూర్పు, ఈశాన్యం మీకు బాగుంటాయి.

★★★

నా పుట్టిన తేదీ సరిగా తెలియదు. నేను 1996లో ఎంసీఏ పూర్తి చేశాను. ఇప్ప టికీ ఉద్యోగ స్థిరత్వం లేదు. తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నాను. ప్రస్తుతం ఓ చిన్న కంపెనీలో తక్కువ శాలరీకి పనిచేస్తున్నాను. నాకు పర్మి నెంట్ ఉద్యో గం ఎప్పుడు లభిస్తుంది.

– జి.రామ్మో హన్



లేని వారికి దానము ఇస్తు న్నట్లుగా భా వన చేయండి. వీలైతే పంచదార, బియ్యం పిండి కలిపి ఇంట్లో ఎక్కడన్నా కనీసం కొన్ని రోజులు చీమలకు ఆహారపదార్థంగా అందించండి.

'శ్రీరాజమాతంగ్యైనమః' మంత్రాన్ని ప్రతి రోజు కనీసం గంట పఠించండి. ఇంట్లో ఏమైనా ఈశాన్య దోషాలుంటే సరిచేసుకోగలరు. వేలుకి రత్నాలేమైనా ఉంటే కొన్ని రోజులు తీసెయ్యడం చాలా మంచిది. ప్రతి మంగళవారం దేవాలయ సందర్శన చేయండి. 21 వారాలలో మంచి ఫలితాలుంటాయి.

★★★

మేడమ్, నాకు ఉద్యోగం ఎప్పుడు దొరుకు తుంది?

– వెంకట్, ఏలూరు

మీకు ప్రస్తుతం ఏలిన నాటి శని దశ నడుస్తు న్నది. అయినప్పటికీ ఈసంవత్సరం కన్నా వచ్చే సంవత్సరం ఫలితాలు బాగుంటాయి. పరిహారాలు పాటిస్తే అన్ని విధాలా మంచిది.

తూర్పు ముఖమున్న ఇల్లు మీకు సరిపడదు. వీలైనంత వరకు మీ కార్యక్రమాలు 'పడమర' వైపు అయితే మంచిది. మీకు పడమర, ఉత్తరం పనికి వస్తాయి. ఇంద్రనీలం (1 కేరట్‌పైన) కుడిచేతి మధ్య వేలుకి ధరించండి. ప్రతి ఆదివారం దేవాలయ సందర్శన. సూర్య నమస్కారాలు చాలా మేలు. అరుణ, ఆదిత్య హృదయ పారాయణ మంచిది.

★★★

నా డేట్ ఆఫ్ బర్త్ తెలియదు. నేను కోరుకున్న నెంబర్ 99. నేను ఏ పని చేసినా కలిసి రావడం లేదు. ప్రతి విషయంలో ఆటంకాలు ఎదురవుతు న్నాయి. రావలసిన డబ్బులు రావడం లేదు. ఏం చేస్తే నాకు కలిసివస్తుందో చెప్పండి.

– మద్దినేని అంకమ్మ చౌదరి

మీరు అడిగిన దాని ప్రకారం నడుస్తున్న సమయంలో తీవ్ర ఆటంకాలున్నాయి.

చివరి క్షణంలో ఆశాభంగాలు వస్తున్నా యి. కొన్ని పరిహారాలు పాటించండి. ప్రతి గురువారం, శనివారం దేవాలయ సందర్శన, శనివార నియమం, శనికి సంబంధించి 'నువ్వులు' దానం. రత్నా లు ధరించనవసరం లేదు. కొత్తగా ఇక ముందు ఎవరికీ అప్పులు ఇవ్వొద్దు.

ఆరు వారాల పాటు ప్రతి గురువారం ఆవుకి అరటిపండు పెట్టండి.

మీ సందేహాలని క్లుప్తంగా (మనిషికి 1 ప్రశ్న మాత్రమే) ఈ క్రింది వివరాలు వ్రాసి పంపండి. (పుట్టిన తేదీ వివరాలు లేనివారు 108 లోగా ఒక సంఖ్య వ్రాసి పంపండి. ఇది ప్రశ్న పద్ధతి, మనిషికి ఒక్క ప్రశ్న మాత్రమే)

పేరు : ..................................

పుట్టిన తేదీ : ..................................

పుట్టిన సమయం : ..........................

పుట్టిన ఊరు (మండలం) : ..................

ప్రశ్న : ..................................

పై వివరాలతో కూడిన లెటర్‌ను ఈ క్రింది అడ్రస్‌కు పంపండి...

'జాతకం' 'సూర్య' ఆదివారం

**SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, AyyappaSociety Opp: Hi-Tech City, Hyderabad - 500 072.**

## 23-08-2015 నుండి 29-8-2015 రాశిఫలం



మేషం: Aries( అశ్విని, భరణి, కృత్తిక – 1) :వారారంభంలో బంధువుల రాకపోకలు, ఉత్త రప్రత్యుత్తరాలు, ఒప్పందాలు, చర్చలు, సంభాషణలు, పర్యటన, ముద్రణ, ప్రచురణలవల్ల లాభం. వినోదకాలక్షేపం. పందేల్లో విజయం, పరీక్షలు పోటీల్లో ఉత్తీర్ణత. కళలు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో ఆసక్తి. వారంమధ్యలో విధుల నిర్వహణలో పొరపాట్లు. వృత్తి ఉద్యోగాల్లో ఒతిడి. సహోద్యోగుల వల్ల ఇబ్బంది. ఒక బాధాకర సమాచారం.



వృషభం: Taurus (కృత్తిక – 2,3,4, రోహిణి, మృగశిర – 1,2): వారారంభంలో ధన లాభం. విలువైన వస్తువుల కొనుగోలు, ఆర్థిక పరిస్థితిలో మెరుగు. ఇంటికి కొత్త మెరుగులు, ఇళ్ల క్రయవిక్రయాల్లో లాభం, గృహనిర్మాణానికి విస్తరణకు నిధుల లభ్యత. వారం మధ్యలో పిల్లలు, ప్రియతములవల్ల సమస్యలు. ప్రేమికుల మధ్య మనస్పర్థలు. అనవసరఖర్చులు. వినోద, విలా సాలకు అధిక వ్యయం. స్పెక్యులేషన్లలో నష్టం.



మిథునం: Gemini (మృగశిర –3,4, వారారంభంలో కొత్త నిర్ణయాలు, నూతన ఉత్సాహం. ఆరోగ్యం, అందం. ఆకర్షణ మెరుగవుతాయి. ఓ శుభవర్తమానం అందుతుంది, పర్య టనకు అవకాశం. సోదరీసోదరుల కలయిక. అగ్రిమెంట్లు, సంప్రదింపులు, లాభదాయక చర్చలు. వారంమధ్యలో కుటుంబంలో కొన్ని దుష్పరిణామాలు, తల్లి అనారోగ్యం పట్ల శ్రద్ధ. వైద్య ఆరోగ్య అవసరాలకు, ఫిట్నెస్ కోసం ఖర్చు. వ్యవసాయం, ఫలసాయం, పరిశ్రమల్లో అధికోత్పత్తి.



కర్కాటకం: Cancer(పునర్వసు –4, వారారంభంలో దైవచింతన, జ్యోతిష్యం తదితర శాస్త్ర సలహాలు, సంప్ర దింపులు. ఆరోగ్య పరీక్ష, చికిత్స. మత, సేవా కార్యక్రమాలకు ఖర్చు. దేవాల యాలు ఆశ్రమాల సందర్శన. పరోపకారం. వారం మధ్యలో బంధుమిత్రులతో అపార్థాలు. సోదరీ సోదరులతో అభిప్రాయభేదాలు.వారికి దుష్పరిణామాలు, ప్రయాణాల్లో అపాయం, ఓ దుర్వార్త.



సింహం: Leo (మఖ, పుబ్బ, ఉత్తర –1):వారారంభంలో పెద్దలతో పరిచయం, సాంఘిక సంబంధాల మెరుగు. క్లబ్బులు సొసైటీలు లేక యూనియన్లలో చేరిక, వాటిలో కీలకపాత్ర. వాటితో పనుల సాఫల్యం. సామూహిక కార్యక్రమాల్లో ఆసక్తి, సభలు సమావేశాల్లో ముఖ్య భూమిక. వారం మధ్యలో అనవసర వ్యయం, డబ్బు వసూళ్లలో ఆలస్యం, ధనవస్తు చౌర్యం, రుణదాతల వత్తిడి, ఆర్థిక లావాదేవీల్లో షేర్లు, పెట్టుబడుల్లో నష్టం.



కన్య: Virgo ( ఉత్తర – 2,3,4, హస్త, చిత్త –1,2):వారారంభంలో వృత్తి ఉద్యోగాల్లో శుభపరి ణామం. అధికారులు, పెద్దల సహకారం, మన్నన. వ్యాపారంలో అభివృద్ధి, కొత్త వ్యాపారాల ప్రారంభం, నిరుద్యోగులకు ఉద్యోగావకాశం. రాజకీయాల్లో రాణింపు. తండ్రి నుండి సహకారం. మతధార్మిక సంస్థల్లో కీలక బాధ్యతలు. వారం మధ్యలో నీరసం, అచేతనత్వం, ఉద్యోగవిధుల నిర్వ హణలో అజాగ్రత్త. దుష్పరిణామాలు. వ్యక్తిగత విషయాలకు వృత్తి బాధ్యతలకు ఘర్షణ.



తుల: Libra (చిత్త –3,4, స్వాతి, విశాఖ –1,2,3):వారారంభంలో పై చదువులకు అవ కాశం, విద్యాభ్యాసం కోసం వలస, పరిశోధనల్లో సత్ఫలితాలు. దూరపు వ్యక్తులతో, బంధుమిత్రు లతో సంభాషణ, కోర్టు వివాదాల్లో విజయం. దూరప్రాంతాల్లో జరిగే సభలు, సమావేశాలకు హాజరవుతారు. వారం మధ్యలో ఆందోళనతో ఆరోగ్యం మందగిస్తుంది.



వృశ్చికం: Scorpio (విశాఖ –4 అనూరాధ, జ్యేష్ఠ)వారారంభంలో వ్యాపార, ఆస్తి లావా దేవీల్లోలాభం. రుణమంజూరు. డిపాజిట్లు, వడ్డీలు, ఇన్సూరెన్సు బకాయిల వసూలు, బహుమ తులు, కానుకల స్వీకారం, ఏజెన్సీ కమీషన్ వ్యాపారాల్లో షేర్లు డిపాజిట్లలో లాభం. వారం మధ్యలో పలుకుబడిగల వ్యక్తులతో విభేదాలు, అప్రతిష్ఠ. సహచరుల సహాయనిరాకరణ. ఆస్తివి వాదాలు. పిల్లలవల్ల ఇబ్బంది. రాజకీయ పార్టీలతో సమస్యలు.



ధనుస్సు: Sagittarius (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ –1): వారారంభంలో అవి వాహితులకు వివాహావకాశం. కొత్త పరిచయాలు, అనుబంధాలు. శ్రీమతి లేదా శ్రీవారిలో అభి వృద్ధి. భాగస్వామ్య వ్యాపారాల్లో ప్రోత్సాహం. మిత్రులతో సాన్నిహిత్యం, ప్రత్యర్థులపై విజయం. ప్రియతములతోవిహార యాత్ర. దూర విదేశీ సంబంధాలు పటిష్ఠమవుతాయి.



మకరం: Capricorn (ఉత్తరాషాఢ –2,3,4, శ్రవణం, ధనిష్ఠ –1,2): వారారంభంలో కృషి రంగంలో ప్రోత్సాహం. వ్యవసాయం, ఫలసాయం, పరిశ్రమలో అధికోత్పత్తి, విస్తరణ. నిరుదోయగు లకు ఉద్యోగావకాశాలు. ఉద్యోగులకు వేతనాలు, హోదా పెరుగుదల.స్వయంఉపాధి పథకాలకు నిధులమంజూరు. ఆరోగ్యం మెరుగు. వ్యాయామం, క్రమశిక్షణ వల్ల చురుకుదనం. పెన్షన్, ఇన్సూ రెన్స్ డబ్బు అందుబాటు, కంపెనీల్లో వాటాల కొనుగోలు, వారంమధ్యలో న్యాయపరమైన సమస్యలు.



కుంభం: Aquarius (ధనిష్ఠ–3,4, శతభిష, పూర్వాభాద్ర– 1,2,3)వారారంభంలో సృజనా త్మక ప్రతిభకు గుర్తింపు, కళలు, క్రీడలు, పోటీల్లో రాణింపు. పిల్లలు, ప్రియతముల్లో అభివృద్ధి వినో దవిహారాలు. స్పెక్యులేషన్‌లో లాభం. కొత్త పరిచయాలు, ప్రేమవివాహాలు. వారం మధ్యలో భాగస్వా మ్యంలో నష్టం. స్థిరచరాస్తి వ్యవహారాల్లో ప్రతికూల పరిణామాలు. రావలసిన బకాయిలు అందక ఇబ్బంది. ఆస్తి పంపకాల విషయంలో విభేదాలు. బహుమతులకు భారీగా ఖర్చు.



మీనం: Pisces (పూర్వాభాద్ర –4, ఉత్తరాభాద్ర, రేవతి):వారారంభంలో ఇంటిపనుల పట్ల ఆసక్తి, ఇంటికి కొత్త మెరుగులు, విస్తరణ. ఇళ్లు పొలాలు ప్లాట్ల క్రయవిక్రయాలు, ఇంట్లో శుభ కార్యం. తల్లి ఆరోగ్యం మెరుగవుతుంది. కుటుంబంలో కొన్నిశుభ పరిణామాలు. స్వయం ఉపాధికి ప్రోత్సాహం. గృహపరిశ్రమలకు లాభం. వారం మధ్యలో శ్రీమతి లేదా శ్రీవారితో అపార్థాలు. ప్రత్యర్థుల వల్ల ఇబ్బంది. కుటుంబ కలహాలు. వారాంతంలో రావలసిన క్లెయిములు వసూలు.

డా॥ ఈడుపుగంటి పద్మజారాణి
జ్యోతిష్య వాస్తు పండితురాలు, ఫోన్: 8143383814. www.padmajaastro.com